www.prajasakti.com

# ప్రజాశక్తి

గురువారం 21 డిసెంబర్ 2023

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ప్రజాశక్తి-మండపేట

మండపేట వల్లూరి అప్పారావు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సంఘం అధ్యక్షులు పెంకె గంగాధర్ అధ్యక్షతన ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మండపేట బ్రాంచ్ ద్వారా రైతులకు బ్యాంకు, సంఘాల ద్వారా వచ్చే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో బ్యాంకు ద్వారా స్పెషల్ డిపాజిట్ స్కీమ్ 55 రోజులు చంద్రయన్ పథకాన్ని వివరించారు. రైతు నేస్తం, లాంగ్ టర్మ్ లోన్లు, పంట రుణాలపై అవగాహన కల్పించారు. సహకార సమైక్య ఇంటింటికీ సహకారం అనే అంశాలు వివరించారు.కార్యక్రమంలో బ్యాంకు తరపున నోడల్ అధికారి డి.ఏసుబాబు, మండపేట డిసిసి బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్స్ టి.రవికుమార్, ఎం శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# కోడిగుడ్డు ధర పైపైకి

### సామాన్యులకు అందని గుడ్డు

ప్రజాశక్తి-మండపేట

కోడి గుడ్డు ధర పైపైకి ఎగబాకుతూ పౌల్ట్రీ రంగంలో సరికొత్త రికార్డులు నమోదు చేస్తుంది. ప్రస్తుతం గుడ్డు ధర రైతు దగ్గర ధర రూ.5.85కు చేరింది. నాలుగేళ్లలో ఇదే అత్యధిక ధర. రిటైల్ మార్కెట్లో గుడ్డు రూ.7 వరకు చేరడంతో సామాన్యులు ఇబ్బందిపడుతున్నారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పౌల్ట్రీల్లో గుడ్లు పెట్టేకోళ్లు 1.4 కోట్ల వరకు ఉండగా రోజుకు 1.10 కోట్లగుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి. 60 శాత పశ్చిమబెంగాల్, ఒడిశా, బీహార్ రాష్ట్రాలకు ఎగుమతి అవుతుండగా మిగిలినవి స్థానికంగా వినియోగిస్తున్నారు. శీతాకాలంలో ఉత్తరాది రాష్ట్రాల్లో వేసవి లభ్యత ఉండకపోవడంతో గుడ్ల వినియోగం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో గుడ్ల ఎగుమతులు పుంజుకొని రైతులకు అత్యధిక ధర లభిస్తుంది. 2017వ సంవత్సరం సీజన్లో రైతు దగ్గర ధర అత్యధికంగా రూ.5.45 లభించింది. ఇటీవల కాలంలో ఒడిశా, పశ్చిమ బెంగాల్ పౌల్ట్రీలు విస్తరించడం, ఎగుమతుల్లో ఇతర రాష్ట్రాల పోటీతో నేపథ్యంలో పౌల్ట్రీ రంగం గడ్డు కాలం ఎదుర్కొంటోంది. సీజన్లో రైతు ధర రూ.5 దాటడం గగనమైంది.

ఈ సీజన్లో శీతలం ఎక్కువగా ఉండటంతో జిల్లాలోని గుడ్లకు ఇతర రాష్ట్రాల్లో డిమాండ్ పెరిగి, ధర పెరిగింది. ఈ ధర అశాజనకమే అయినప్పటికీ, మేత ధర ఇబ్బడిముబ్బడిగా పెరడంతో

గుడ్లు గ్రేడింగ్ చేస్తున్న వర్తకులు

ఫారం నుంచి తీసుకువచ్చిన గుడ్లు

ప్రయోజనం అంతంతత ధర ఆశాజనకమే అయినప్పటికీ, మేత ధర ఇబ్బుడిముబ్బుడిగా పెరడంతో ప్రయోజనం అంతంతమాత్రమేనని కోళ్ల రైతులు అంటున్నారు. కోళ్లకు వేసే వ్యాక్సిన్లు, మందుల ధరలు, కార్మికుల జీతాలు పెరిగిపోవడం పౌల్ట్రీల నిర్వహణ వ్యయాన్ని పెంచేసిందంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏడాది సగటు ధర రైతు దగ్గర రూ.5 ఉంటేనే కానీ గిట్టుబాటు కాదని, గత ఏడాది సగటు ధర రూ.4.39 మాత్రమే ఉండటంతో నష్టాలు వచ్చాయని చెబుతున్నారు. కోడి మేతకు వినియోగించే మొక్కజొన్న, సోయా, నూకలు తదితర వాటిని పౌల్ట్రీలకు రాయితీపై సరఫరా చేసే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### ప్రస్తుత ధర ఆశాజనకమే

గతంలో పోలిస్తే ఈ సీజన్లో గుడ్డు అత్యధిక రైతు ధరను నమోదు చేసుకుంది. ప్రస్తుత ధర ఆశాజనకంగా ఉన్నా కోడి మేత ధరలు ఆందోళన కలిగిస్తున్నాయి. మేత రేట్లు దిగివస్తేనే పరిశ్రమకు ఊరట. ఉత్పత్తి బాగా తగ్గింది. రూ.6 ఉంటేనే గిట్టుబాటు అవుతుంది.

-కెవి.ముకుందరెడ్డి,స్టేట్ అధ్యక్షులు, ఎపి ఫెడరేషన్

## సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

### ఎంఎల్సి ఐ.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

సమగ్ర శిక్షా అభియాన్‌లో పని చేస్తున్న కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని పిడిఎఫ్ ఎంఎల్సి ఇళ్ల వెంకటేశ్వర రావు డిమాండ్ చేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఎయిమ్స్ కళాశాల్లోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం నుంచి జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెను ఆయన సందర్శించి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ మరియు పార్ట్ టైమ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, వీరికి పిఆర్సి వర్తింప చేయాలని, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలు తక్షణమే విడుదల చేయాలని లేని పక్షంలో ఉద్యోగుల పక్షాన పోరాటాన్ని తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనకు ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలిపాయి. వీరితో పాటు పి రవి కుమార్, అనూష, శ్రీనివాస్, రెహ్మాన్, గంగాధర రావు, వెంకటేశ్వరరావు, గౌతమ్, సుబ్రమణ్యం లతో సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

### డిమాండ్ల సాధనకోసం

**ఆలమూరు** ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జెఎసి పిలుపుమేరకు బుధవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల జెఎసి సమ్మె వివరాలు తెలుపుతూ ఎంఇఒ పి.సాల్మన్ రాజుకు వినతి పత్రం అందజేశారు. న్యాయమైన డిమాండ్ల సాధన కొరకై సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని క్యాడర్లకు చెందిన ఉద్యోగులు సిఆర్‌ఎమ్‌టిలు, మిస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఐఇఆర్‌పిలు, పిఐటిలు, ఆఫీస్ సబార్డినేటర్లు సమ్మెలోకి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా న్యాయమైన డిమాండ్లు అయిన ఉద్యోగ భద్రత, జీతాల పెంపు, పెండింగ్ వేతనాల మంజూరు, ప్రతి నెల 1వ తేదీన జీతాలు జమ వంటి డిమాండ్లు ప్రభుత్వము పరిష్కారం చేసేవరకు ఈ సమ్మెలో పాల్గొంటామన్నారు. దీంతో యుటిఎఫ్ ఆలమూరు మండల శాఖ వారి సమ్మెకు సంఘీభావం తెలుపుతూ నేతలు వైవివి.రమణ, అద్దరి శ్రీనివాసరావు తదితరులు కలిసి ప్రకటన విడుదల చేశారు.

ఆలమూరులో ఎంఇఒ సాల్మన్ రాజుకు వినతిపత్రం అందజేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

### హామీలు అమలుచేయాలని..

**మామిడికుదురు** ప్రభుత్వ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్షా ఒప్పంద ఉద్యోగులు బుధవారం నుంచి సమ్మె చేపట్టారు. మామిడికుదురు మండల విద్యావనరుల కేంద్రం వద్ద తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల విద్యాశాఖాధికారి లక్ష్మీ నారాయణకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వై.మధు, నాసర్ మోహిది, వి.హేమలత, కెపికె. చంద్రావతి, జి. జ్యోతి, కె.కృష్ణాజీ, కె.సుశీల, ఎన్. హిమ బిందు తదితరులు పాల్గొన్నారు.

## 26 నుంచి 'ఆడుదాం ఆంధ్రా' పోటీలు

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఈనెల 26వ తేదీ నుంచి 2024 ఫిబ్రవరి 10 వరకు సచివాలయ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఐదు దశలలో, ఐదు క్రీడాంశాలలో విజయవంతంగా నిర్వహించి క్రీడా ప్రతిభను చాటుతూ జాతీయ స్థాయిలో ఈ ప్రాంతానికి గుర్తింపు తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారులను ఆదేశించారు.

బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి ఆడుదాం ఆంధ్రా క్రీడ పోటీల నిర్వహణకు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా కలెక్టర్లకు జాయింట్ కలెక్టర్లకు క్రీడా ప్రాధికార సంస్థ, నోడల్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరె న్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26 నాటికి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీ నిర్వహణకు సర్వ సన్నద్ధం కావాలని ఆదేశించారు. క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్,కబడ్డీ కోకో, క్రీడాంశాల నిర్వహణకు సంబంధించి సచివాలయ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు విస్తత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నిర్దేశిత మార్గద ర్శకాలు అనుగుణంగా క్రీడాకారుల రిజిస్ట్రేషన్ టీంలు ఎంపిక, మ్యాచ్ ఇన్చార్జిల నియామకం వంటి ప్రక్రియలను పూర్తి చేసి ఈనెల 26 నాటికి క్రీడా ప్రాంగణాలను అన్ని రకాలుగా సిద్ధపరచాలని సూచించారు. జిల్లాలో నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా 90 శాతం రిజిస్ట్రేషన్ జరిగిందని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షుశుక్లా, పాల్గొన్న జెసి

కార్యక్రమంలో జిల్లా జెసి ఎస్.నుపూర్ అజయ్, క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకులు సురేష్ కుమార్, నోడల్ అధికారి కె.భీమేశ్వరరావు, సిపిఒ వెంకటేశ్వర్లు, వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

### అవార్డు గ్రహీత డివిఎస్‌కు సన్మానం

ప్రజాశక్తి-మామిడికుదురు

సమాజంలో పౌరులకు ఉత్తమ విద్యను అందజేస్తూ దేశంలో ఉత్తమ విద్యాలయాల సరసన చేర్చిన "బ్రెయిన్ ఫీడ్" అవార్డు అందుకున్న మామిడికుదురు దీప్తి విద్యా సంస్థల అధినేత డివివి.సత్యనారాయణ కు దీప్తి డిగ్రీ కళాశాల విద్యార్థులు బుధవారం సన్మానించారు. హైదరాబాద్‌లో ఈ నెల 15న జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును ఇటి టెక్, బ్రెయిన్ ఫీడ్ సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అందుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనకు డిగ్రీ కళాశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాలకు చెందిన బిఎస్‌సి(ఎంపిసిఎస్), బిఎస్‌సి(ఎంఇసిఎస్), బిజెడ్‌సి, బికామ్, బిబిఎ, బిసిఎ, బిఎ విద్యార్థులు సంయుక్తంగా సన్మానం చేశారు.

ట్రాక్టర్‌తో పొలం దున్నుతున్న రైతు

### ముమ్మరంగా వ్యవసాయ పనులు

ప్రజాశక్తి-మండపేట

ఖరీఫ్ సీజన్లో వరి దిగుబడి ఆశాజనికం కావడంతో రైతులు రబి పంట కోసం సంసిద్ధమవుతున్నారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు కొద్ది రోజుల నుంచి ఆకుమడి, వెదజల్లేందుకు వ్యవసాయ పనులు ముమ్మరంగా చేస్తున్నారు. ఆలమూరు డివిజన్ పరిధిలోని మండపేట, ఆలమూరు, రాయవరం మండలాల్లో వున్న 56,104 ఎకరాల్లో వరి పంటను వేసేందుకు రైతులు సంసిద్ధమవుతున్నారు. డిసెంబర్ మొదటి వారం నాటికి ఆకుముడులు, వెదజల్లే ప్రక్రియను పూర్తి పూర్తిచేసుకుని డిసెంబర్ నెలాఖరు నాటికి వరి నాట్లు వేసుకునేందుకు వ్యవసాయపనులకు సమాయత్తం అవుతున్నారు. దీనిలో భాగంగా పంట చేలను ట్రాక్టర్లతో దున్నుతున్నారు. మేలు రకాల విత్తనాల కోసం వ్యవసాయ అధికారులను సంప్రదిస్తున్నారు. అధికారులు ముందస్తు చర్యలు చేపట్టడంలో భాగంగా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టాలని పలువు రైతులు కోరుతున్నారు. అంతేకాకుండా రైతులకు వ్యవసాయ అధికారులు నిత్యం అందుబాటులో ఉండాలని ఉన్నతాధికారులు సూచిస్తున్నారు.

# అంగన్‌వాడీల భిక్షాటన

మండపేటలో బిక్షాటన చేస్తున్న అంగన్‌వాడీలు

**అంగన్వాడీలు** డిమాండ్ల సాధనకు కోసం చేస్తున్న అంగన్‌వాడీల సమ్మె బుధవారం తొమ్మిదో రోజుకు చేరింది. అంగన్‌వాడీలు బిక్షాటన చేసి నిరసన తెలిపారు. ప్రజాసంఘాల నాయకులు, యుటిఎఫ్ నాయకులు, ఎస్‌టియు నాయకులు అంగన్‌వాడీల నిరసన కార్యక్రమాల్లో పాల్గొని మద్దతు తెలిపారు.

**అమలాపురం** రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ సమ్మెను నిర్బంధాలతో అణిచివేయాలని, సమ్మెను విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నం చేస్తోందని సమస్యలు పరిష్కారం దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెంవెంకటేశ్వరరావు అన్నారు. అమలాపురం సిడిపిఒ ఆఫీస్ వద్ద నిర్వహిస్తున్న అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించి ఆయన మద్దతు తెలిపి మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ఎన్ని నిర్బంధాలు ఎదురైనా సమ్మెను కొనసాగించాలని సిపిఎం మరియు ప్రజా సంఘాలు అండగా నిలబడతాయన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జ్యోతి బస్ ఈ సమ్మెకు మద్దతుగా పాల్గొని మాట్లాడారు. యుటిఎఫ్ సమ్మెకు సంపూర్ణ మద్దతుని తెలియజేస్తున్నామన్నారు.అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్న వీరి సమస్యలను తక్షణం రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి పరిష్కారం చేయాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ భిక్షాటన..అమలాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె తొమ్మిదో రోజుకు చేరుకుంది. ప్రభుత్వ తీరును నిరసిస్తూ అంగన్వాడీలు భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. సమ్మె శిబిరంలో పి.అమూల్య, విజయ, రత్నకుమారి, మణిమాల, దైవకప, బేబీ గంగారత్నం, ఐసిడిఎస్ ప్రాజెక్టుకు పరిధిలో అంగన్‌వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు. **మండపేట** తమ డిమాండ్ల సాధనే లక్ష్యంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె బుధవారం నాటికి 9వ రోజుకు చేరుకుంది. అంగన్‌వాడీలు బిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం దిగచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండపేట ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ బేబీ, ఆదిలక్ష్మి, సిహెచ్ రాణి, మంగాదేవి, జానకి, అనంత, దేవకి, దుర్గ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా వారంతా రామచంద్రపురం పట్టణంలోని మెయిన్ రోడ్ లో బిక్షాటన చేశారు.కొట్టు కొట్టుకు వెళ్లి రెండు నెలలుగా జీతాలు లేవని తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని తమకు ఆర్థిక సహాయం చేయాలని షాపు షాపుకు వెళ్లి బిక్షాటన చేశారు. ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని, అంగన్‌వాడీ వర్కర్ల జీతాలు పెంచాలని, న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు నాయకులు నూకల బలరాం, జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఎం.దుర్గ తదితరులు ప్రసంగించారు. గ్రామాల్లో తొమ్మిది రోజులుగా అంగన్వాడీ సెంటర్లు తాళాలు వేసి ఉండటంతో వెల వెలబోతున్నాయి. చిన్నారులకు అందించాల్సిన పోషకాహారం పాలు తదితర అంశాలన్నీ ఎక్కడికి అక్కడ నిలిచిపోయాయి. **మామిడికుదురు** న్యాయసమ్మత మైన డిమాండ్ల

అమలాపురంలో బిక్షాటన చేస్తున్న అంగన్‌వాడీలకు మద్దతుతెలుపుతున్న సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరావు

పరిష్కరానికి సమ్మె చేపట్టిన అంగన్ వాడీ కార్యకర్తలు, సహాయకులు మామిడికుదురు తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా 216వ జాతీయ రహదారి లో బుధవారం బిక్షటన చేస్తూ ప్రభుత్వ తీరు పై నిరసన వ్యక్తం చేశారు. ఎస్‌టియు. మండల నాయకులు శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఎస్‌టియు.మండల శాఖ అధ్యక్షులు కొమ్ముల వీర రాఘవరావు, ప్రధానకార్యదర్శి కారుపల్లి కల్యాణబాబు, మట్టా నాగరాజు, బత్తుల రమేష్ బాబు, వలవలరాజా లు సందర్శించి అంగన్‌వాడీల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. **ముమ్మిడివరం** అంగన్‌వాడీ సమస్యల పట్ల ప్రభుత్వం నిరంకుశ పోకడలకు నిదర్శనమని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్ మండి పడ్డారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం అవరణ లో జరుగుచున్న నిరసనదీక్షలు బుధవారం 9వ రోజుకు చేరుకున్నాయి.ఈ దీక్షలలో పాల్గొన్న అంగన్ వాడీ వర్కర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అనంతరం అంగన్ వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరించాలంటూ, జాతీయ రహదారి 216 పై కాశివాని తూము సెంటర్ వరకు బిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసనలో నిమ్మకాయల వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు పాము బాలయ్య, అంగన్ వాడీ వర్కర్లు ఎం.విజయలక్ష్మి, ఎస్. దుర్గ మహేశ్వరి, జి.మంగాయమ్మ, జి.అనంతలక్ష్మి, ఆర్.అనంతలక్ష్మి, రమాదేవి, అరుణ, అంగన్ వాడీ లు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో జాతీయ రహదారి 216పై బిక్షాటన చేస్తున్న అంగన్‌వాడీలు

రామచంద్రపురంలో బిక్షాటన చేస్తున్న అంగన్‌వాడీలు

మామిడికుదురులో అంగన్ వాడీ ల సమ్మె కు మద్దతు తెలిపిన 'ఎస్‌టియు'

మోడల్స్ పేపర్స్ ఆవిష్కరిస్తున్న ఎంఇఒ

### యుటిఎఫ్ టెన్త్ మోడల్ టెస్టు పేపర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఆలమూరు

ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రతి ఏటా 10వ తరగతి విద్యార్థుల కొరకై విషయ నిపుణుల చేత రూపొందించబడిన మోడల్ టెస్ట్ పేపర్లు మండల విద్యా వనరుల కేంద్రం నందు మండల విద్యాశాఖ అధికారులు శాలెంరాజు, సుబ్బరాజు చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ యు.టి.ఎఫ్ విద్యార్థుల కొరకు చేస్తున్న కషి అభినందనీయమన్నారు. అలాగే యుటిఎఫ్ మండల శాఖను సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అధ్యక్షులు అద్దరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్, రాష్ట్ర బాధ్యులు రమణ, జిల్లా బాధ్యులు మూర్తి, గౌరవాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి శ్రీనివాస్, యు.శ్రీనివాస్, పలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు.

శివల గ్రామంలో జగనే ఎందుకు కావాలి కార్యక్రమం

### అభివృద్ధి, సంక్షేమమే సిఎం జగన్ లక్ష్యం

ప్రజాశక్తి-రామచంద్రపురం

అభివృద్ధి, సంక్షేమమే సిఎం జగన్ లక్ష్యమని వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఇళ్ల సూర్యనారాయణ అన్నారు. కె.గంగవరం మండలంలో శివల గ్రామం లో జగనే ఎందుకు కావాలి సభ నిర్వహించారు. ఎంపిపి పంపన నాగమణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ బ్రిటిష్ పాలన తరువాత భూ సర్వే నిర్వహించింది సుస్థిర స్థానాన్ని కల్పించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సభలో వివరించారు.గ్రామ సర్పంచ్ సాయి బాబా,పార్టీ విప్ కొప్పిసెట్టి లక్ష్మణ్, వైసిపి నాయకులు పంపన సుబ్బారావు, సహకారసంఘం చైర్మన్ వాసా వీర్రాజు, గ్రామ కార్యదర్శి సుబ్బారావు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

### కార్టూ'నిజం'

అలా అయితే...మనం బలహీనులం అయిపోతాం.. కద్సార్..!!!

## ఆత్మీయ కలయిక జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-అంబాజీపేట

మాజీ ఎంపీ హర్షకుమార్ అమలాపురం ప్రాంతం కోడూరుపాడు లో ఈనెల 22న నిర్వహించే ఆత్మీయ కలయికను విజయవంతం చేయాలని అభిమాన శ్రేణులు పిలుపునిచ్చాయి. పుల్లేటికుర్రు లో సర్పంచ్ జల్లి బాలరాజు అధ్యక్షతన బుధవారం ఆత్మీయ కలయిక పోస్టర్ ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథి మాజీ ఎంఎల్ఎ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అభిమానులకు ఆహ్వానం పలకామన్నారు.కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచులు నూకపెయ్యి చిన్న, కాండ్రేగుల గోపాలకృష్ణ, డి.సాయి కృష్ణ, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

పుల్లేటికురులో హర్ష కుమార్ ఆత్మీయ కలయిక పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

## సిసి రోడ్ల నిర్మాణాల పూర్తికి చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

సార్వత్రిక ఎన్నికల లోపుగా స్థానిక అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అన్ని సిసి రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. బుధవారం బండారులంక గ్రామం నుండి దంగేటి వారి పాలెం వరకు సిసి రోడ్ నిర్మాణ పనులకు పాలగుమ్మి- చప్పిడి వారి పాలెం సిసి రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో సుమారు రూ.2.5కోట్ల మేర సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశామన్నారు. కొన్ని సిసి రోడ్ల నిర్మాణాల పనులు టెండర్ దశలో ఉన్నాయని వాటిని కూడా సంక్రాంతి లోపు పూర్తి చేసేందుకు రహదారులు భవనాల శాఖ అధికారులను ఆదేశించామన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి కుడిపూడి సూర్యనారాయణ రావు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ దంగేటి డోలామణి రుద్ర, ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి వేణుగోపాల్, ఆర్ అండ్ బి డివిజనల్ ఇంజనీర్ రాఘవరావు, సర్పంచులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి పినిపే విశ్వరూప్

పోలీసు పేరేడ్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న డిఐజి

## ఎన్నికల సమాచారాన్ని సిద్ధం చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

రాబోయే ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర కేంద్రంలోని ఉన్నతాధికారులకు అవసర మైన సమాచారాన్ని సన్నద్ధం చేయాలని ఏలూ రు రేంజ్ డిఐజి జివిజి.అశోక్ కుమార్ ఆదేశిం చారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం జిల్లా ఎస్‌పి కార్యాలయంలో ఆయన తనిఖీలు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయ పరిపాల నాధికారి శివరామరాజు, సంబంధిత విభాగాల మినిస్టీరియల్ సిబ్బంది వారి విభాగాల వారీగా సమర్పించిన వార్షిక ప్రగతి నివేదికలను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా ఎన్నికల బందొబస్తు నిర్వహించే జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది యొక్క సంక్షే మం, ఇతర విధి నిర్వహణ అవసరాల నిమిత్తం సకాలంలో స్పందించేలా సంసిద్ధంగా ఉండా లని ఆదేశించారు. ఇతర ఎన్నికల సంబంధిత ఉన్నతాధికారులకు అందించేలా సిద్ధం చేయాల న్నారు. పోలీసు స్టేషన్ స్థాయి నుంచి రావాల్సి న సమాచారాన్ని సేకరించేందుకు ఇప్పటి నుంచే సిబ్బందికి అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం డిసిఆర్‌బి, డిటిఆర్‌బి, స్పెషల్ బ్రాంచ్ కీలక విభాగాల వార్షిక పనితీరు నివేది కలను ఆయన పరిశీలించారు. పోలీసు పరేడ్ మైదానంలో సాయుధ బలగాల కవాతును వీక్షిం చి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ తనిఖీ లో ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్, ఎస్‌పి(అడ్మిన్) పి.శ్రీనివాస్, ఆర్మ్ రిజర్వ్ అడిషనల్ ఎస్‌పి బి.సత్యనారాయణ, జిల్లా పోలీసు కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివరామరాజు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - పిఠాపురం

మండలంలోని లక్ష్మీ నరసాపురం గ్రామంలో బుధవారం స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులను స్థానిక ఎంఎల్ఎ పెండెం దొరబాబు చేతుల మీదుగా అందజేశారు. లక్ష్మీనరసాపురంలో సర్పంచ్ ఏడుకొండలు అధ్యక్షతన జరిగిన ఆరోగ్యశ్రీ నూతన కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేద, సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకుని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంపుదల చేసినట్లు తెలిపారు. అనంతరం 581 మంది లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కన్నాబత్తుల కామేశ్వరరావు, జడ్‌పి వైస్ ఛైర్మన్ బుర్రా అనుబాబు, గండేపల్లి బాబీ, విరవ పిహెచ్‌సి వైద్యాధికారిణి ఇందిర, సిబ్బంది, సర్పంచులు నడిగట్ల చింతలరావు, నల్లా రాంబాబు, ఎంపిటిసి సభ్యులు జవ్వాది వాడపల్లి, నాయకులు బాలిపల్లి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థినులు

## ఉత్సాహంగా హ్యాక్‌థాన్ పోటీలు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో జరుగు తున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2023 గ్రాండ్ ఫినాలే పోటీలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ఆలోచనలకు పదును పెడుతున్నారు. ఈ కార్యక్రమం మంగళవారం రాత్రి ఒంటి గంట లకు విద్యార్థులు ఆటవిడుపు కోసం సరదాగా ఆడి పాడి అలరించారు. తమలో విజ్ఞానదాయక నైపుణ్యమే కాదు సాంస్కృతిక ప్రావీణ్యం కూడా ఉందని నిరూపిస్తూ డాన్సులు, గాన కచేరీలు చేశారు. చలిని సైతం లెక్క చేయకు నిద్రను దరిచేరనీయకుండా విద్యార్థులు ఈ విధంగా ఆటపాట లతో సరదాగా గడుపుతూ తమ ఆవిష్కరణలను కొనసా గించారు. బుధవారం ఉదయం 5 గంటలకు డీన్ జెడి.వెంకటేష్ ఆధ్వర్యంలో యోగా సాధన చేశారు. నేటి రాత్రి బెస్ట్‌గా నిలిచిన 5 బృందాలను బహు మతులతో సత్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిటిఇ ప్రతినిధులు 'యుక్తి' అంకుర సంస్థ వ్యవస్థాపకుడు ప్రణవ్ దీక్షిత్, ఐ 4 సి కంపెనీ మేనేజర్. సౌరభ్ ఉబాలే, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డీన్ డాక్టర్ ఎస్.రమాశ్రీ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## ఇపిఎఫ్ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

ఇపిఎఫ్ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని ఎపిఆర్‌పిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు డిమాండ్ చేశారు. ఆలిండియా కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఇపిఎఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు బుధవారం స్థానిక బోట్ క్లబ్ వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇపిఎఫ్ పెన్షనర్లు దేశవ్యాప్తంగా 75 లక్షల మంది ఉన్నప్పటికీ వారిలో 35 లక్షల మందికి కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు కూడా చెల్లించలేని పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు. ఇపిఎఫ్ఒ వద్ద ఉన్న తమ జీతాల నుంచి చెల్లించిన మొతంపై రూ.50 వేల కోట్లు వడ్డీగా వస్తుందని అన్నారు. అందులో ఇపిఎఫ్ఒ కేవలం రూ.14 వేల కోట్లు మాత్రమే పెన్షనర్లకు పెన్షన్ రూపంలో చెల్లిస్తుందన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రూ.3వేలు పెన్షన్ చెల్లిస్తానన్న హామీ నేటికి అమలు జరపలేదన్నారు. పెన్షనర్ల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే నిర్లక్ష్య ధోరణికి నిరసనగా రాబోయే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని ఓడించే దానికి పెన్షనర్లు సిద్ధంగా ఉండాలని సత్తిరాజు పిలుపుఇచ్చారు. అనంతరం ఎన్ ఫోర్స్‌మెంట్ అధికారి టి.శివదాసుకి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. యూనియన్ రాష్ట్ర కోశాధి . కార సిహెచ్.సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

# 'విదేశీ విద్యా దీవెన'తో బాసట

ప్రజాశక్తి-అమలాపురం

టాపరుగా నిలిచిన విదేశీ విశ్వవిద్యాల యాల్లో సీట్లు తెచ్చుకున్న పేద విద్యార్థులకు బాసటగా విదేశీ విద్యా దీవెనలు నిలిచి ప్రతిభను చాటుకునేందుకు తోడ్పాటును అందిస్తోందని జిల్లా కలెక్టర్ హి మాన్షు శుక్లా పేర్కొన్నారు. బుధవారం విదేశీ విద్యా దీవెన, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి బటన్ నొక్కి జమ చేశారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ . పేద విద్యార్థులు సైతం ప్రపంచంలోని అగ్రశ్రేణి యూనివ ర్సిటీల్లో ఉన్నత విద్య అభ్యసించేలా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం అమలు చేస్తోందన్నారు. జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం క్రింద సామాజికంగా, విద్య ఆర్థిక పరంగా బలహీన వర్గాల అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందించే పథకమన్నారు. జిల్లావ్యాప్తంగా ఏడుగురు జగనన్న విదేశీ విద్యా దీవెన కింద లబ్ధి పొందారని ఆయన స్పష్టం చేశారు. వీరిలో రాజోలు మండలం పొన్నమండ గ్రామం, కాపు కులానికి చెందిన తూరం ప్రశాంతి మౌనిక కు మొదటి విడతగా రూ. 17,81,272 లు, అమలాపురం కాపు కులానికి చెందిన నిమ్మకాయల నాగసాయి వెంకట రంగ నిఖిల్ కు మూడవ విడతగా రూ.7,40,539లు , అమలాపురం కాపు కులానికి చెందిన మట్టా సాయి ఫణి రవి రామానాయుడుకు మూడో విడతగా రూ.6,02,600, అంకంపాలెం కమ్మ కులానికి చెందిన కరుటూరి తనూజ వెంకట సత్య శ్రీధర్ మూడో విడతగా రూ.5,25,681, కుందూరు కమ్మ కులానికి చెందిన కోరిపల్లి అమతకు మూడో విడతగా రూ.1,34,619, మండపేట కమ్మ కులానికి చెందిన బులుసు రామకష్ణ ఆనంద శ్రీనివాస్‌కు రెండోవిడతగా రూ.5,24,805, రామచంద్రపురం మండలం తాళ్లపాలెం బిసి వర్గానికి చెందిన టేకుమూడి నిరోషా దేవీకి రూ.7,54,740 వెరసి రూ.62,79,256 జమ చేశారన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌సిలు కుడిపూడి సూర్యనారాయణ రావు బొమ్మి ఇజ్రాయిల్, పురపాలక సంఘ చైర్పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి జ్యోతిలక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా, పాల్గొన్న ఎంఎల్‌సిలు

# పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పన

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ-2024 పారదర్శకంగా నిర్వహించేందుకు నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక అధికారులను జాబితా రూపకల్పన పై పర్యవేక్షణ కొరకు నియమించామనిజిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు జిల్లా స్థాయి లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి గత వారంలో ఎన్నికల జాబితా రూపకల్పనలో చేపట్టిన అంశాలను గూర్చి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగంపై బూత్ స్థాయిలో అవగాహన కార్యక్రమాల గురించి జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా విశదీక రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా పారదర్శకంగా కచ్చితత్వంతో దోషరహితంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. నియోజవర్గ స్థాయిలో ఎలక్ట్రోరల్ అధికారులు రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి సూచనలు చేస్తూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఆనుగు ణంగా తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీల ప్రతి నిధులు లేవనెత్తిన పలు అం శాలు సందేహాలను ఆయన నివృ త్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తరపున వడ్డీ నాగేశ్వ రరావు, బిజెపితరపున దూలం రాజే ష్, సిపిఎం తరపున కారెం వెంకటేశ్వరరావు, యువజన శ్రామి క రైతు పార్టీ తరపున షేక్అబ్దుల్‌ఖాదర్, ఎన్నికలసిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కౌశల్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-అంబాజీపేట

అంబాజీపేట హైస్కూల్ నందు బుధవారం నిర్వహించిన కౌశల్ పోటీలలో పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై పోస్టర్ రూపొందించిన తొండవరం హైస్కూల్ కు చెందిన ములపర్తి నమిత ప్రథమ స్థానం కైవసం చేసుకున్నట్లు హైస్కూల్ హెచ్ఎం పివి.కేశవాచార్యులు తెలిపారు. డిఇఒఎం.కమల కుమారి చేతుల మీదుగా మెమెంటో మరియు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ అంశానికి గైడ్‌గా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కందాల గణేష్, నరసింహారావు వ్యవహ రించారు. జిల్లా సైన్స్ అధికారి గిరిజాల వెంకట సుబ్రహ్మణ్యం విజేతను అభినందిస్తూ రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. తొండవరం, వాకలగరువు సర్పంచ్‌లు పేరాబత్తుల రామలింగరాజు, మద్దింశెట్టి దొరబాబు, హైస్కూల్ కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు తదితరులు విద్యార్థిని నమితను అభినందించారు.

### శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో పోటీ పరీక్షలు దోహదపడతాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.కమల కుమారి అన్నారు. అంబాజీపేట హైస్కూల్లో హెచ్ఎం కె.సాయిరాం అధ్యక్షతన బుధవారం కౌశల్ జిల్లాస్థాయి బహుమతి ప్రధానోత్సవ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. జిల్లాస్థాయి కౌశల్ -2023 క్విజ్ ప్రతిన్వేషణ ఆన్ లైన్ పరీక్షలు నిర్వహించారు. ఎల్లాప్రగడ సుబ్బారావు జీవిత చరిత్ర అన్వేషణ పరీక్షలో పి.సుశాంత్ రాజే (అమలాపురం) రూ.3 వేలు నగదు, ఎన్.ఆకాంక్ష (అంబాజీపేట) రూ.2 వేలు, పిపి.కృష్ణ (వీరవల్లిపాలెంస్కూల్ ) రూ.వెయ్యి నగదు, బహుమతులు జిల్లా విద్యాశాఖ అధికారి చేతులు మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బివివి. సుబ్రహ్మణ్యం, ఫీజు టీచర్లు టిఎస్‌విఎస్ఎస్.మూర్తి, కోఆర్డినేటర్ బిఎస్ మూర్తి, భాస్కరరావు, ఎం శ్రీనివాసరావు, ప్రభావతి, పద్మావతి, డివివి శ్రీరామ, తదితరులు పాల్గొన్నారు.

తొండవరం విద్యార్థినికి ప్రశంసాపత్రం అందిస్తున్న డిఇఒ

# పలుచోట్ల జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు బుధవారం నిర్వహించారు. వివరాలు ఇవి..

**రామచంద్రపురం** ఈస్ట్రన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగం ఇంధనం పొదుపుపై ఈనెల 14 నుంచి 20 వరకు వారోత్సవాలు నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. వారిలో విజేతలకు బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బహుమతి ప్రదానం నిర్వహించారు. మొత్తం 160 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వై.విజయానంద్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.మురళీమోహన్, అసిస్టెంట్ ఇంజినీర్లు మేడిశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** విద్యుత్ వారోత్సవంలో భాగంగా ఆత్రేయపురం మహాత్మా గాంధీ జూనియర్ కళాశాల్లో బుధవారం విద్యార్థులకు విద్యుత్తుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పేరవరం ఎలక్ట్రికల్ ఎఇఇ మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యుత్తుకు అవసరమయ్యే వనరుల. అభివద్ధి, వాటి వినియోగం, భవిష్యత్ తరాల విద్యుత్తు వాడక ఏ విధంగా ఉండాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పిఎస్ రాజు, ఎలక్ట్రికల్ ఎఇ కె.బాపిరాజు, ప్రసన్న కుమారు లక్ష్మణరావు సబ్ ఇంజినీర్ నాగరాజు ఎలక్ట్రికల్ సిబ్బంది మరియు లక్ష్మణ్ ఉపాధ్యాయులు ఉన్నారు. **మండపేట**ప్రతి ఒక్కరూ విద్యుత్ పొదుపు చేస్తూ భావితరాలకు వెలుగు నివ్వాలని రామచంద్రపురం డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ యడ్ల విజయానంద్ అన్నారు. జాతీయ ఇందన పొదుపు వారోత్సవాలు భాగంగా స్థానిక గౌతమీ మున్సిపల్ హైస్కూల్లో బుధవారం వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విజయానంద్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సిహెచ్. శ్రీధర్ లు మాట్లాడుతూ విచ్చలవిడిగా విద్యుచ్ఛక్తి వినియోగించడం వల్ల భవిష్యత్ అవసరాలకు కొరత ఏర్పడబోతోందన్నారు. ప్రకతి వనరుల వినియోగం, విద్యుచ్ఛక్తి వినియోగంలో పొదుపు ఆవశ్యకత ప్రతి ఒక్కరు గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇంజినీర్ ఎం.సూరిబాబు, టి.దుర్గా ప్రసాద్, ఎల్ఐ పివి.రమణ, రాజ్‌కుమార్, గౌతమి స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామచంద్రపురంల విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న విద్యుత్ శాఖ అధికారులు

# 'యువగళం' ముగింపు సభకు టిడిపి శ్రేణులు

అమలాపురం నుంచి వెళుతున్న నాయకులు

ప్రజాశక్తి-యంత్రాంగం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా విజయనగరం, భోగాపురం, పోలేపల్లి వద్ద నిర్వహించిన యువగళం- నవశకం సభకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి టిడిపి శ్రేణులు వాహనాల్లో తరలివెళ్లారు.

**అమలాపురం** యువగళం పాదయాత్ర ముగింపు సందర్భగా ఏర్పాటు చేసిన సభకు అమలాపురం నియోజకవర్గం టిడిపి నాయకులు పోతుల సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో బుధవారం టిడిపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. **అమలాపురం(అల్లవరం)** యువగళం పాదయాత్ర ముగింపు సభకు అల్లవరం మండలం నుంచి బుధవారం టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. టీడీపీ మండల అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబు రాజు ఆధ్వర్యంలో అల్లవరం మండలంలోని 21 గ్రామాల నుంచి 30 కార్లు, రెండు బస్సులు, మూడు మినీ బస్సుల్లో వందలాదిగా తరలివెళ్లారు. అల్లవరం మండల టీడీపీ కార్యాలయం వద్ద నుంచి పార్టీ జెండాను ఊపి సత్తిబాబు రాజు ర్యాలీను ప్రారంభించారు. **అయినవిల్లి** యువగళం ముగింపు సభకు అయినవిల్లి మండల టిడిపి నాయకులు కార్యకర్తలు నాలుగు బస్సుల్లో వెళ్ళారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర నాయకుడు మద్దా సుబ్బారావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుడుపూడ బుజ్జి పార్టీ జెండా ఊపి ఈ ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్, క్రిష్టియన్ సెల్ అధ్యక్షుడు వస్కా శ్యాంసుందర్, నక్కా వికాస్, జిత్తుక చిన్న తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా విజయనగరం, భోగాపురం, పోలేపల్లి వద్ద ఏర్పాటు చేసిన సభకు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, కొత్తపేట టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధి నుంచి పార్టీ శ్రేణులు బుధవారం తరలి వెళ్లారు. అధిక సంఖ్యలో వాహ నాల్లో ఆలమూరు, కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం మండలాల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వెళ్లారు. **కొత్తపేట** యువ గళం ముగింపు సభకు కొత్తపేట నియోజకవర్గం నుంచి భారీగా టిడిపి శ్రేణులు తరలి వెళ్లారు.

అయినవిల్లి నుంచి వెళుతున్న టిడిపి నాయకులు

# విద్యార్థులకు యూనిఫామ్ అందజేత

ప్రజాశక్తి-మండపేట

స్థానిక మారేడు బాక రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో మొదటి సంవత్సరం చదువుతున్న 100 మంది విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్‌ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టికెవి.శ్రీని వాసరావు బుధ వారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల నిధి నుంచి విద్యార్థుల సౌకర్యార్థం వీటిని అందజేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆనందరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

యూనిఫామ్ అందుకున్న విద్యార్థులు

## విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో నలుగురు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలో విజయం సాధించి విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని వినియోగదారుల సంఘం డివిజన్ అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి అన్నారు. పెద్దాపురం మండలం కొండపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం జరిగిన సభలో విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎం.ఫణి కుమార్ పాల్గొన్నారు.

# ఎంఎల్ఎ చిట్టిబాబుకు టిక్కెట్ కోసం 'చలో తాడేపల్లి'

ప్రజాశక్తి-మామిడికుదురు

పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబుకే 2024 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా టిక్కెట్ కేటాయించాలని కోరుతూ మిథున్‌రెడ్డిని కలిసేందుకు ఆ పార్టీ శ్రేణులు బుధవారం 30 కార్లలో తాడేపల్లి బయలుదేరి వెళ్లారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల అధ్యక్ష కార్యదర్శులు, పార్టీ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, జెడ్‌పిటిసి సభ్యులు, ఎంపిపిలు, ద్వితీయ శ్రేణి నాయకులు, నగరం ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయం వద్ద సమావేశమైన చిట్టిబాబుకు మద్దతు పలుకుతూ ఆందోళన చేపట్టారు. స్థానికులను కాదని స్థానికేతరులకు టిక్కెట్ కేటాయిస్తే పార్టీకి మూకుమ్మడి రాజీనామా చేస్తామని హెచ్చరించారు. తనకు టిక్కెట్టు కేటాయిం చకపోవడంపై ఎంఎల్ఎ చిట్టిబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

## యానాం వార్తలు

### నైటింగేల్ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులు, స్వచ్ఛంద సంస్థల్లో అంకితభావంతో సేవలందించే నర్సులు, ఎఎన్ఎం, ఎల్‌హెచ్‌విలు తదితరులు 'నేషనల్ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డు' కోసం దరఖాస్తు చేసుకోవాలని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ డైరెక్టర్ శ్రీరాములు కోరారు. దరఖాస్తు చేయడంలో సూచనలు, ఎంపిక ప్రక్రియ తెలుసుకోవడం కోసం health.py.gov.in వెబ్‌సైట్‌ను పరిశీలించాలని, పూర్తి చేసిన దరఖాస్తులను జనవరి 3లోగా పంపించాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బ్యాంక్ మేనేజర్ రాజు

### బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - యానాం

యానాం పుదువై బ్యాంక్ అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ కొప్పనాతి రాజు అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక బ్రాంచ్‌లో వినియోగదారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ బ్రాంచ్ రూ.35 కోట్ల అడ్వాన్సులు, రూ.27 కోట్ల డిపాజిట్లు కలిగి ఉందని తెలిపారు.ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేటు, హౌసింగ్ లోన్‌పై అతి తక్కువ వడ్డీ ఇస్తుందన్నారు.

ఉత్సవాల్లో పాల్గొన్న ఎంఎల్ఎ అశోక్ తదితరులు

### యానాంలో క్రిస్మస్ సందడి

ప్రజాశక్తి - యానాం

యానాంలో క్రిస్మస్ సందడి నెలకొంది. యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బెజవాడ గార్డెన్స్ లోని ఆయన కార్యాలయం వద్ద క్రిస్మస్ సందర్భంగా యానాం క్రిస్మస్ సందడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెర్మోస్ మినిస్ట్రీస్ (ఏలూరు) పాస్టర్ జోషప్ కిషోర్, అలాగే కాకినాడ సివైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ రెవరెండమ్ బిహెచ్‌వి.మూర్తిరాజు పాల్గొన్నారు. ఎంఎల్ఎ అశోక్ ఈ సందర్భంగా భారీ క్రిస్మస్ కేకును పాస్టర్ల సమక్షంలో కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీస్తు బోధనలు అనుసరణీయం అని పేర్కొన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆర్‌వి.పథ్వీ బృందం సంగీత కార్యక్రమం ఆకట్టుకుంది. 2 కార్యక్రమం అనంతరం ఎంఎల్ఎ ఆధ్వర్యంలో విందు ఏర్పాటు చేశారు. యానాం పరిసర ప్రాంతాల నుంచి క్రైస్తవులు, తదితరులు పాల్గొన్నారు..

### ఘనంగా దత్త జయంతి

ప్రజాశక్తి - పిఠాపురం

దత్త జయంతి ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న పిఠాపురం పాదగయ క్షేత్రంలో దత్తాత్రేయ స్వామివారి ఆలయంలో దత్త జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేవారు. ఆలయ ఇఒలు వడ్డీ శ్రీనివాసరావు, సౌజన్య ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పాదగయ దేవస్థాన చైర్మన్ ఆగంటి ప్రభాకర్ రావు, శ్రీపాద శ్రీ వల్లభ సంస్థానం చైర్మన్ ఆర్.జానార్ధన్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న యాత్రికులు

# జర్నలిస్టులకు అక్రిడిటియేషన్ కార్డుల మంజూరు

## కలెక్టర్ హిమాన్షుశుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

అర్హత ఉన్న ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్లు మంజూరు చేస్తామని కలెక్టర్, జిల్లా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ హిమాన్షు శుక్లా అన్నారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన మూడవ విడత జిల్లా స్థాయి అక్రెడిటేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూడవ విడత జిల్లా మీడియా అక్రిడిటేషన్ సమావేశం నాటికి మొత్తం 279 మంది జర్నలిస్టులకు అక్రెడిషన్ కార్డులు జారీ చేశామన్నారు. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా , కేబుల్ టీవీ, వెటరన్, ఫ్రీ లాన్స్ కేటగిరీల్లో మొదటి దఫాలో 205 మంది, రెండవ దఫాలో 49 మంది, మూడవ దఫాలో నూతనంగా దరఖాస్తు చేసుకుని అర్హత కలిగిన జర్నలిస్టులు, సంస్థలు మారిన జర్నలిస్టులు(ఒక సంస్థ నుంచి మరొక సంస్థకు మారిన వారు) కు మొత్తం గా 39 మందికి అక్రిడేషన్లు మంజూరు చేశామన్నారు. యాజమాన్య సిఫారసుల మేరకు వివిధ కారణాల చేత 14 మందికి అక్రిడిటేషన్ రద్దు చేశామన్నారు. సమావేశంలో కమిటీ మెంబర్ కన్వీనర్, జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల అధికారి కె.లక్ష్మీనారాయణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షునిగా ఉదయ భాస్కర వర్మ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా పి.ఉదయ భాస్కర వర్మను నియమిస్తూ పిసిసి రాష్ట్ర అధ్య క్షుడి నుంచి ఉత్తర్వులు అందాయి. ఈ విషయాన్ని ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముమ్మిడివరం మండలంలోని చిన కొత్తలంక గ్రామానికి చెందిన ఉదయ భాస్కర వర్మ ఇప్పటి వరకు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా పని చేస్తున్నారు. జిల్లా ఉపాధ్యక్షునిగా ఎంపిక చేయడంలో సహకరించిన పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కామన ప్రభాకర్ లకు ఉదయభాస్కర వర్మ కతజ్ఞతలు తెలిపారు. ఆయన ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## మండల అధ్యక్షునిగా హరిబాబు

**ఉప్పలగుప్తం** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా చల్లపల్లికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పోలిశెట్టి హరిబాబు నియమితు లయ్యారు. బుధవారం అమలాపురంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకరరావు ఆధ్వర్యంలో ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్,ఎపిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరి శ్రీనివాస్‌ల చేతుల మీదుగా హరిబాబు నియామక పత్రాన్ని అందుకున్నారు

**దస్తావేజులు పోయినవి**

పూర్వపు పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా, నల్లజెర్ల మండలం, దూబచెర్ల గ్రామం, డోరు నెంబరు 3-176 నకు చెందిన కనసాని జగదీశ్వరి, భర్త: సత్యన్నారాయణ అను నా యొక్క ఇంటి ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. దస్తావేజు నెం. 625/2009, ది.15-12-2023వ తేదీ శుక్రవారం నాడు పనిమీద దూబచర్ల నుండి భీమడోలు వచ్చినప్పుడు, భీమడోలులో ఈ దస్తావేజులు పోయినవి. దొరికినవారు ఈ క్రింది నెంబరుకు తెలియజేయగలరని నా మానవి.

**కనసాని జగదీశ్వరి**
**సెల్: 90305 41449**

**ఒరిజినల్ దస్తావేజు పోయినది**

తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం పట్టణం, లలితానగర్, డోర్‌నెం.17-29-21 కాపురస్తులు అయిన **బత్తుల కొండయ్య** గారి కుమారుడు **బత్తుల వెంకటసాయిరెడ్డి** అను నేను నా ఒరిజినల్ **దస్తావేజు నెం.6108/2019 తేది.13-9-2019 SRO పిడింగొయ్యి** నెంబర్లు గల ఒరిజినల్ దస్తావేజు **15-12-2023**వ తేదీన నేను నా ఇంటి నుండి రాజమండ్రి CTRI కాపురస్తులు అయిన MNRC యాదవ్ గారికి ఇచ్చుటకు బయలు దేరి వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. ఎంత వెతికినా కనిపించలేదు. కనుక పై నెంబర్లు గల దస్తావేజు ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

**బత్తుల వెంకట సాయిరెడ్డి**
**డోరునెం.17-29-21, జెమిందార్ మెట్ట, లలితానగర్, రాజమహేంద్రవరం. సెల్: 9912174444**